# అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకం



కూకట్‌పల్లి అంబేద్కర్ వైజంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, దళిత ఐక్యవేదిక నేతలు



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్



కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కేపీహెచ్‌బీ కాలనీ/అల్లాపూర్/బాలానగర్/మూసాపేట, డిసెంబర్ 6 : బడుగు, బలహీన వర్గాల కోసం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి అంబేద్కర్ వై జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కవిత, వ్యవస్థాపక సభ్యులు పాల్గొన్నారు.

❖ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు కట్టా నరసింగరావు, పెద్దిరాజు, కోదండరామయ్య, శామ్యూల్, భవానీ, కన్నాలత, రమాదేవి, మస్తాన్ తదితరులున్నారు.

❖ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేశ్ పాల్గొని నివాళులర్పించారు.

❖ జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని అంబేద్కర్ విగ్రహానికి వైస్ చాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

❖ **అల్లాపూర్ :** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ సబీహాబేగం పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అల్లాపూర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, నర్సింహ, రామ్‌రెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్‌రెడ్డి, సంజీవ, మల్లికార్జున్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

❖ **బాలానగర్ :** అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, కర్రె లావణ్య, మక్కల నర్సింగ్‌రావు, సయ్యద్ ఎజాజ్, తిరుపతి, ఇర్ఫాన్, హరినాథ్ పాల్గొన్నారు.

❖ బాలానగర్ పారిశ్రామికవాడ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)లో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. ఆలిండియా డిఫెన్స్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హెచ్ఏఎల్ సౌత్‌గేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆ సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు కర్క నాగరాజ్, రాష్ట్ర అధ్యక్షులు కుతాడి కృష్ణ, హెచ్ఏడబ్ల్యూ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

❖ **మూసాపేట:** అంబేద్కర్ వర్ధంతిని మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డు, మోతినగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ హాజరై విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కర్క పెంటయ్య, బస్తీ అధ్యక్షుడు కృష్ణ, డాకయ్య, మనోహర్, శివశంకర్, నర్సింగ్‌రావు, నిఖిల్, నపారి చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 : రాజ్యాంగ నిర్మాత దేశానికి చేసిన సేవలు గొప్పవని పలువురు నేతలు అన్నారు. జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్ డివిజన్లలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిపారు. జగద్గిరిగుట్ట షిర్డీహిల్స్‌లో జరిగిన అంబేద్కర్ వర్ధంతిలో కార్పొరేటర్ జగన్, నేతలు హజరత్‌అలీ, దాసు, సంతోష్, పాపిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మఖ్దూంనగర్‌లో మాజీ కౌన్సిలర్ వరమ్మ, ఐలయ్య, శేఖర్, మంగ, సులోచన, తిరుపతమ్మ పాల్గొన్నారు. దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతిలో యర్ర యాకయ్య, బాలకృష్ణ, అనిల్‌కుమార్, రాంబాబు, సాజిద్ పాల్గొన్నారు. బుద్ధపార్కులో రాష్ట్ర ఓబీసీ సంఘం జాయింట్ కోఆర్డినేటర్ భరత్‌గౌడ్, కౌసల్య, జలీల్‌ఖాన్, చంద్రశేఖర్,దేవి, యువరాజ్ పాల్గొన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో యువజన సంఘం నేతలు జల్దాలక్ష్మీనాథ్, నీలగిరి, శ్రీనివాస్, జగన్, తిమ్మయ్య, అల్లాఉద్దీన్ , ఆనంద్ తదిరులు పాల్గొన్నారు.

❖ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలదండలు వేసి పలు దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాసమల్ల యాదగిరి, సిలివేరు శ్రీనివాస్, ఇసురం రమేశ్, మట్ట నరసింహులు, ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు రస్తాపురం సత్యనారాయణ, కేశవులు, నగేశ్, బసవరాజు, హరీశ్, మహేశ్, కూరాకుల శ్యామల పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జగన్, నేతలు



కుత్బుల్లాపూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## పాగాల సంపత్‌రెడ్డి మృతికి సంతాపం



బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జిల్లా జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం దుండిగల్ గండిమైసమ్మలోని పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్సీని కలిసిన వారిలో నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు. *– దుండిగల్, డిసెంబర్ 6*

## ఉత్తమ గీతా రచయిత్రిగా అనురాధ ఎంపిక



చినుకల్చరల్ సొసైటీ టీపీఎస్‌కే ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఉత్తమ గీతా రచయిత్రిగా ప్రముఖ రచయిత్రి యలమర్తి అనురాధ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అనుగు నరసింహారెడ్డి, పీఎస్‌మూర్తి, మల్కని విజయ లక్ష్మి, పి.విశాలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా సన్మానించి నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ.. తాను రాసిన మూఢనమ్మకాలు అనే పాటను గుర్తించి ఉత్తమ గీతా రచయిత్రిగా ఎంపిక చేసిన చినుకల్చర్ వారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. *– అల్లాపూర్, డిసెంబర్ 6*

## దివ్యాంగుడు అదృశ్యం



అమరేశ్(ఫైల్)

మూసాపేట, డిసెంబర్ 6: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కన్పించకుండా పోయిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట చెందిన తీదేకర్ అమరేశ్(22) ఈనెల 4న బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో తెలిసినవారు, బంధువుల వద్ద ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో బుధవారం ఆయన తల్లి లక్ష్మి కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికుడి కుటుంబానికి న్యాయం

జీడిమెట్ల, డిసెంబర్ 6 : జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కొన్ని నెలలుగా పని చేస్తున్న కార్మికుడు మితలేశ్ సాహూకు ఇటీవల ప్రమాదవశాత్తు కంపెనీలో బొటన వేలు కట్ అయ్యింది. దీంతో యాజమాన్యం ఆసుపత్రిలో చూపించింది. నష్టపరిహారం ఇవ్వకుండా మొండి వైఖరిని ప్రదర్శించడంతో బాధితుడు కార్మిక నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించగా యాజమాన్యంతో మాట్లాడి రూ.50వేల నష్టపరిహారం అందించి, రెండు నెలల రీలాక్స్ జీతంతో పాటు ఆసుపత్రి ఖర్చులు అందించేలా కృషి చేశాడు. దీంతో కార్మికుడి కుటుంబం నాయకుడు రవిసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుల సంక్షేమమే ధ్యేయం

**బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్**

దుండిగల్, డిసెంబర్ 6 : కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తున్నానని బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడ, వినాయకనగర్‌లోని జగదాంభట్రేడింగ్ కంపెనీలో ప్రేమ్‌చంద్(25) అనే కార్మికుడుతో పాటు మరో కార్మికుడు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ప్రేమ్‌చంద్ కుడిచేతి వేళ్లుకట్ అయ్యాయి. అదే సమయంలో బింద్రప్రసాద్ అనే కార్మికుడి ఎడమ చేయి చూపుడువేలు కట్ అయింది. అయితే పరిహారం చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించడంతో ఆదుకోవాల్సిందిగా సదరు కార్మికులు మదన్‌గౌడ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఆయన పరిశ్రమ యాజమాన్యంతో పలుదఫాలు చర్చలు జరిపి క్షతగాత్రులైన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.9లక్షల చొప్పున మొత్తం రూ.18లక్షల పరిహారాన్ని ఇప్పించారు. దీంతో కార్మికులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులను సన్మానించిన శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సోమేశ్‌యాదవ్, డివిజన్ల అధ్యక్షులు

కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, డిసెంబర్ 6 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టి తనను తిరిగి మూడవ సారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా తన నివాసం వద్ద కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తనను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. గొప్ప విజయం చేకూర్చిన ఓటర్ల రుణం తీరనిది

❖ రాష్ట్రస్థాయిలో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లు, ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అధ్వర్యంలో బుధవారం ఆదర్శనగర్ ఆడిటోరియంలో కృతజ్ఞతా సమావేశం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల కృషి, ప్రజాభిమానంతోనే అఖండ విజయం సాధ్యమైందన్నారు. వచ్చే ఐదేండ్లలో ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, సంక్షేమ సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

